రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హరికృష్ణ (ఫైల్)

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 19: మండలంలోని ఇప్పుల్ నౌగాం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణంలోని దస్నాపూర్ కాలనీకి చెందిన సెండే హరికృష్ణ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హరికృష్ణ పని నిమిత్తం శనివారం వాంకిడికి వెళ్లి అక్కడి నుంచి బైక్‌పై ఆసిఫాబాద్ వైపు వస్తుండగా ఇప్పుల్ నౌగాం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో అతని తల, ముఖంపై తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు మురళీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి యువతి ఆత్మహత్య

రెబ్బెన, జనవరి 19: రెబ్బెన మండలం పుంజుమేరగూడ సమీపంలో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వెనుక ఉన్న రైలు పట్టాల దగ్గర ఆసిఫాబాద్ మండలం అంకుషాపూర్ గ్రామం గొల్లవాడ కు చెందిన కొట సింధు(19) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు కాగజ్‌నగర్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సురేశ్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..కోట సింధు హన్మకొండ లోని వాగ్దేవి కళాశాలలో డిగ్రీ చదువుతున్నది. సంక్రాంతికి అంకుషాపూర్‌కు వచ్చి పరీక్షలు ఉన్నందున 16న వరంగల్‌కు వెళ్తున్నట్లు చెప్పింది. శనివారం రాత్రి భాగ్యనగర్ రైలులో ఆసిఫాబాద్ రోడ్ రైల్వేస్టేషన్ (రెబ్బెన)లో దిగింది. కాగజ్‌నగర్ నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మంచిర్యాలటౌన్, జనవరి 19: మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన 106 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 32,38,500 విలువైన చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, వైస్‌చైర్మన్ సల్ల మహేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
★ అర్జెంట్‌గా మూతపడ్డ సర్ సిల్క్ కంపెనీకి వాచ్‌మెన్లు మరియు సూపర్ వైజర్స్ మరియు ఫ్యాక్టరీ ఇన్‌చార్జ్‌లు కావలెను. సిర్పూర్ పేపర్ మిల్ ప్రక్కన సర్ సిల్క్ కంపెనీ ఖాఫుజ్ నగర్ 12 గంటల డ్యూటీ జీతం 8000/- ఉచిత గృహ వసతి కుటుంబంతో ఉండవలెను. సంప్రదించండి: 9440050036, 7569783139, 9000711050.
NT-329004

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

క్రికెట్ టోర్నీల విజేతలకు బహుమతుల ప్రదానం

మాదారంలో విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సూరం రవీందర్‌రెడ్డి

తాండూర్, జనవరి 19 : తాండూర్ మండలం మాదారం టౌన్‌షిప్, బోయపల్లి, మండల కేంద్రంలోని సీఐ కార్యాలయం అవరణలోని గ్రౌండ్‌లో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లు ఆదివారంతో ముగిశాయి. బోయపల్లిలో మొత్తం 8 జట్లు పాల్గొనగా ప్రథమ స్థానంలో నిలిచిన బర్లగూడెం సాయి జట్టు రూ. 5016, ద్వితీయ స్థానంలో నిలిచిన గొండగూడెం జట్టుకు రూ. 3016 స్థానిక నాయకులు, నిర్వాహకులు బహు మతులు అందజేశారు. మాదారం లాల్ బహదూర్ స్టేడియంలో మాదారం క్రికెట్ క్లబ్ వారు నిర్వహించిన పోటీల్లో మొత్తం 28 జట్లు పాల్గొనగా విజేతగా నిలిచిన మాదారం ఎంసీసీ జట్టుకు రూ. 20 వేల నగదు బహుమతిని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి సొంతంగా అందించగా, రన్నర్‌గా నిలిచిన ఐబీ 11 జట్టుకు రూ. 10 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయపల్లిలో ఆర్గనైజర్లు మాసాడి శశివర్ధన్, తుపాకుల రాంబాబు, మాసాడి విజయ్‌కుమార్, నల్లుల క్రాంతి, మాసాడి సాయి, మాజీ ఉపసర్పంచ్ మాసాడి తిరుపతి, గ్రామ పెద్దలు, మాదారంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ ప్రెసిడెంట్ పుట్ట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బోయపల్లిలో విజేత జట్టుతో నిర్వాహకులు

ఎస్ఐకి ఎమ్మార్పీఎస్ నాయకుల ఫిర్యాదు

మంచిర్యాల టౌన్(దండేపల్లి) జనవరి 19: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాలమహానాడు నాయకుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంథెన నవీన్, ఆవుల శ్రీనివాస్, జెల్లపెల్లి వినయ్, తగరపు సత్యం, లింగంపెల్లి బాపు, బచ్చల అంజన్న, కొంగల నవీన్, రమేశ్, సతీశ్, ఉదయ్‌కిరణ్, రాజ్ కుమార్, హరీశ్, శంకర్, తదితరులు ఉన్నారు.

ఎల్‌బీపేట్‌లో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

భీమారం, జనవరి 19: భీమారం మండలంలోని ఎల్‌బీపేట్ గ్రామంలో రూ. 5 లక్షల సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. అనంతరం భీమారంలో విలేకరులు సమావేశంలో మాట్లాడారు. రేషన్ కార్డు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కోతులు పట్టేందుకు రూ. 1.50 లక్షలు మంజూరు చేస్తానని గతంలో చెప్పారని స్థానిక యువకుడు రాపెల్లి రాజన్న యాదవ్ అడుగగా ఆ డబ్బులు పంపిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోడెటి రవి, వేల్పుల శ్రీనివాస్, జర్పుల రాజ్ కుమార్ నాయక్, గుండు తిరుపతి, ఉష్కమల్ల శ్రీనివాస్, ఆవిడపు రవి తేజ, బానోత్ విజయ్, బోయిని మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్, జనవరి 19: మార్నింగ్ వాక్‌లో భాగంగా చెన్నూర్ పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

మందమర్రి, జనవరి 19: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, డీఈ సుమతి, ఏఈఈ సందీప్, ఆర్ఐ కృష్ణప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణం పనుల ప్రారంభం

మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీలో ఇటీవల మృతి చెందిన కేకే విద్యావిహార్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు షౌకత్ అలీఖాన్ స్మారకార్థం నిర్మించనున్న స్మారక గ్రంథాలయం నిర్మాణం పనులను ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. గ్రంథాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలుతో కలిసి ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ట్రస్మా తరుపున రూ.50 వేలు, తవక్కల్ విద్యా సంస్థల తరుపున రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నూర్ మున్సిపాలిటీలో 21న వార్డు సభలు

చెన్నూర్, జనవరి 19: కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం చెన్నూర్ మున్సిపాలిటీలో ఈ నెల 21న వార్డు సభలను నిర్వహించనున్నట్లు మున్సిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ ఆదివారం తెలిపారు. 314 కార్డులు అర్హులుగా, 84 కార్డులను అనర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. రేషన్ కార్డులపై వార్డుల వారీగా నిర్వహించే సభలలో ఎంపిక చేస్తారని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయండి

కోటపల్లి, జనవరి 19 : ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా హైదరాబాద్‌లో జరిగే సభ లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోటపల్లి మండల ఎస్సీ వర్గీకరణ జేఏసీ కన్వీనర్ మంత్రి రామయ్య కోరారు. కోటపల్లి మండలంలోని పలు గ్రామాల్లో డప్పులు పంపిణీ చేశారు. ఈ నెల 21న చెన్నూర్‌లో జరిగే కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ఇతర ముఖ్య నేతలు వస్తున్నందున పెద్ద సంఖ్యలో నాయకులు, మాదిగ కులస్తులు తరలిరావాలని కోరారు.

సబ్ స్టేషన్‌లో 'విద్యుత్ ప్రజావాణి'

చెన్నూర్ రూరల్, జనవరి 19: చెన్నూర్ మండలంలోని కొమ్మెర సబ్‌స్టేషన్‌లో ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కొమ్మెర ట్రాన్స్‌కో ఏఈ కేశెట్టి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. కొమ్మెర సబ్ సేష్టన్ కింద ఉన్న గ్రామాల విద్యుత్ వినిమోగదారులకు విద్యుత్ లో వోల్టేజీ, త్రీఫేస్, మీటర్ రీడింగ్‌తో పాటు ఎలాంటి సమస్యలున్నా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే పరిష్కరిస్తామని ఏఈ తెలిపారు.

చెన్నూర్‌లో రక్తదాన శిబిరం

చెన్నూర్, జనవరి 19: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో చెన్నూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో చెన్నూర్‌లోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 77మంది దాతలు రక్తదానం చేయగా వీరిని లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మహేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు గర్రెపల్లి వెంకటనర్సయ్య, నిమ్మల సాగర్, సదానందం, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

తల్లి చితికి నిప్పంటించిన కూతురు

నెన్నెల, జనవరి 19 : నెన్నెల మండల కేంద్రంలో కన్నతల్లి చితి కూతురు నిప్పంటించిన ఘటన నెన్నెలలో జరిగింది. ఆదివారం నెన్నెలకు చెందిన పొట్లపల్లి రాజుబాయి(85) అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు ముగ్గురు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. కొడుకు రాజేశ్ ఏడాది క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. రాజుబాయి మృతి చెందడంతో ఆమెకు తలకొరివి పెట్టేందుకు కొడుకు రాజేశ్ కోసం వెతికినా అతని ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె చిన్న పోశక్క కన్నతల్లి చితికి నిప్పంటించింది.

ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ కుమాక్ దీపక్

- రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ
- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

భీమారం, జనవరి 19 : సంక్షేమ పథకాలపై అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. భీమారం మండలంలోని పెర్కవాడ, ఆరెపల్లిలో సర్వేను పరిశీలించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇండ్లు, సర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, నివాస గృహాలు, వెంచర్లు, లే అవుట్లు, ఇరిగేషన్ భూములు, చెరువులు, కాలువలు, రహదారులు, రైల్వే లైన్ల కోసం కేటాయించిన భూములు, అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం సేకరించిన భూములను రైతు భరోసా జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే సిబ్బంది సర్వే సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి జాబితా రూపొందించాలని తెలిపారు. అర్హత గల ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జాబితాలో వివరాలు లేని అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. రైతుల భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలను గ్రామ సభల్లో చదివి వినిపిస్తామని తెలిపారు. ఆర్ఐ స్రవంతి, అట్టే సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. మరింత మంది అధికారులను నియమించుకొని గడువులోగా సర్వేను పూర్తిచేయాలని సూచించారు. స్థానిక యువకుడు కొక్కుల నరేశ్ కలెక్టర్‌తో మాట్లాడుతూ.. కోతుల నిర్మూలనకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మినీ స్టేడియాన్ని నిర్మించాలని కలెక్టర్ దృష్టికి తీసుకపోగా తహసీల్దార్ సదానందంతో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ పేరుతో ఎందుకు మిస్ గైడ్ చేస్తున్నారని, తప్పుడు సమాచారం ఎందుకు ఇస్తున్నారని తహసీల్దార్‌పై అసహనం వ్యక్తం చేశారు.

టీఎఫ్ఆర్వో ప్రతినిధిగా సురేశ్‌కుమార్

గోగు సురేశ్

మంచిర్యాలటౌన్, జనవరి 19: తెలంగాణ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌లో టీజీఎఫ్‌డీసీ అధికార ప్రతినిధిగా గోగు సురేశ్‌కుమార్ ఎన్నికయ్యారు. అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్‌లో ప్లాంటేషన్ మేనేజర్‌గా పనిచేస్తున్న సురేశ్‌కుమార్‌కు ఎఫ్ఆర్వో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో టీజీఎఫ్‌డీసీ ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేశ్ కుమార్ మాట్లాడుతూ ప్లాంటేషన్ మేనేజర్ల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని అన్నారు.

భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడిగా పడాల రామన్న

పడాల రామన్న మక్కా మురళి

మంచిర్యాలటౌన్, జనవరి 19: మంచిర్యాల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడిగా పడాల రామన్న ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా అర్కల మధునయ్య ప్రధాన కార్యదర్శిగా మక్కా మురళి, ఉప కార్యదర్శిగా మామిడి శ్రీనివాస్, కోశాధికారిగా బింగి పెద్దటీకయ్య ఎన్నికయ్యారు. ఆదివారం బ్యాలెట్ పద్ధతిన నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 2196 ఓట్లకు గానూ 1363 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్షుడిగా పోటీ చేసిన రామన్నకు 675 ఓట్లు, ప్రధాన కార్యదర్శిగా పోటీచేసిన మురళికి 714 ఓట్లు, ఉపాధ్యక్షుడిగా పోటీచేసిన మధునయ్యకు 645 ఓట్లు, కోశాధికారిగా పోటీచేసిన పెద్దటీకయ్యకు 574 ఓట్లు వచ్చాయి.

కేతేశ్వర కంకాలమ్మ జాతర

జన్నారం, జనవరి 19 : పొనకల్ గ్రామ సమీపంలో వీర్ల గుట్టపై శ్రీకేతేశ్వర, కంకాలమ్మ జాతరను ఆదివారం నిర్వహించారు. మంచిర్యాలతో పాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎంఆర్ నర్సింగరావు, అధ్యక్షుడు సిలివేరి నర్సయ్య, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు మున్వర్ అలీఖాన్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ యూత్ ఉపాధ్యక్షుడిగా మనోహర్

నియామకపత్రాన్ని అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, జనవరి 19 : బీఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ యూత్ ఉపాధ్యక్షుడిగా మనోహర్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, నాయకులు శ్యామ్, నవీన్, శ్రీధర్, అలీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ టీచర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పరామర్శ

రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

హాజీపూర్, జనవరి 19 : మండలంలోని నర్సింగాపూర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ ఏనుగు రాజిరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, నాయకులు గెల్లు మల్లేశ్ తదితరులున్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ శశిధర్ రెడ్డి

కాసిపేట, జనవరి 19 : యువత వ్యసనాలకు దూరంగా ఉండి, చదువుతో పాటు ఆటల్లో రాణించి ప్రతిభ చూపాలని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి సూచించారు. ఆదివారం కాసిపేటలోని బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరుగుతున్న కాసిపేట మండల ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలకు ఆయన అతిథిగా హాజయ్యారు. బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్, మేరుగు శ్రీనివాస్, దాసరి శంకర్, నామసాని రాజు, కంటం తిరుపతి, పది ఫ్రాంచైజీ యజమానులు క్రీడాకారులు తదితరులు పాల్గొనారు. 15 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో మొదటి బహుమతి రూ.50 వేల నగదుతో పాటు ట్రోఫీ, 2వ బహుమతి రూ.30 వేల నగదు, ట్రోఫీ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామకృష్ణాపూర్, జనవరి19: మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో పట్టణానికి చెందిన గౌడ కుల సంఘం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ గౌడ కులస్తులు ఆదివారం ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో సుమారు 50 గౌడ కులం సభ్యులు పాల్గొన్నారు. జనవరి 26న స్థానిక ఠాగూర్ స్టేడియంలో నూతన కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు.

అ'పూర్వ' సమ్మేళనం

కాగజ్‌నగర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కాగజ్‌నగర్, జనవరి 3 : కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 1989-90లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పద్మాశాలీ భవనంలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. అందరూ ఒకేచోటికి చేరుకొని యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువులు డేవిడ్ ఫ్రాన్సిస్, మూర్తి, చక్రపాణిను ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరేసుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకు లు తిరుపతి, అశోక్, తిరుపతి, రమేశ్ పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, జనవరి 19 : పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో 2004-05లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి డీ.గోవిందరావు, అకాడమిక్ ఇన్‌చార్జి పూదరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జైపూర్‌లో..

జైపూర్, జనవరి 19: జైపూర్ మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 2007-2008 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఒకరి నొకరు పలుకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి గురువులను సన్మానించి జ్ఞాపికలను అందించారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 19: జిల్లా కేంద్రంలోని ఏసీసీ, ఎంసీడబ్ల్యూ, ఈఈఎస్‌హెచ్ విద్యార్థుల పూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. 2000-01 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులంతా సమావేశమయ్యారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకుమారి, చంద్రమోహన్‌రావు, పాండురంగారావు, చంద్రశేఖర్ రావు, మురళీ చంద్రమోహన్‌రావు, సీవీ రావు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

50 ఏళ్ల తర్వాత..

బెల్లంపల్లి, జనవరి 19 : వాళ్లంతా మనవలు, మనవరాళ్లతో కాలక్షేపం చేస్తున్న వయస్సు..అందరికీ 60పై బడిన వయస్సు వారే..అయినా అందరూ ఒక్కసారిగా పదవ తరగతి విద్యార్థులుగా మారారు. ఇందుకు బెల్లంపల్లి పట్టణంలోని సీఎస్ఐ తెలుగు మీడియం ఉన్నత పాఠశాల వేదికైంది. 1974-75 పదవ తరగతి చదివిన వారంతా సమావేశమై జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ముందుగా మృతి చెందిన విద్యార్థులకు రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు.


మంచిర్యాలలో అపూర్వ సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు


బెల్లంపల్లి : సీఎస్ఐ పాఠశాలలో..


మందమర్రి : సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో


జైపూర్ జడ్పీఎస్ఎస్‌లో నిర్వహించిన పూర్వవిద్యార్థులు

క్రీడలతో పాటు చదువులో రాణించాలి

పెంచికల్ పేట్, జనవరి 19 : వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలపై దృష్టి సారించాలని యువత క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ సూచించారు. కమ్మర్‌గాంలో వాలీబాల్ టోర్న మెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన మొర్లిగూడ జట్టుకు మొదటి బహుమతి రూ.15 వేలతో పాటు ట్రోఫీ, రెండవ బహుమతిగా కమ్మర్‌గాం జట్టుకు రూ.10 వేలు ట్రోఫీ అందజేశారు. గ్రామంలో పలు సమస్యలు విన్నవించగా పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ సిడం గణపతి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సముద్రాల సరిత రాజన్న, నాయకులు అర్షద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ మధునయ్య, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 19: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కే.రాములు, నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు వైద్య శాంతి కుమారి, ఉషన్న ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తుక్కుగుడా ఘటనకు నిరసనగా నేడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపనున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దరఖాస్తు చేసుకోండి

తిర్యాణి, జనవరి 19: 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు కాలేజెస్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీవోఈఎస్)లో ఎంపీసీ,బీపీసీలో ప్రథమ సంవత్సరం ఇంటర్ మీడియట్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తిర్యాణి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రిన్సిపాల్ కల్వల లక్ష్మణ్‌రావు ఆదివారం తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (ఆర్ఈజీడీ) గురుకులం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి ఫిబ్రవరి 25 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం www.tgtwgurukulam.telangana.gov.in ను సంప్రదించాలని సూచించారు.

గెస్ట్ టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 19: జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ హిందీ కోసం అర్హులైన (మహిళ) అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి నలంద ఆదివారం తెలిపారు. స్థానికులై ఉండి ఆసక్తి గలవారు ఈ నెల 21న సాయంత్రం వరకు సంబంధిత ధ్రువీకరణపత్రాల జిరాక్స్‌లను సమర్పించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 19: జిల్లాలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే దృష్ట్యా అధికారులు సర్వే ప్రక్రియలో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే తెలిపారు.

సమత సైనిక్ దళ్‌లో భాగస్వాములు కావాలి

వాంకిడి, జనవరి 19: సమత సైనిక్ దళ్ లో భాగస్వాములై సమాజ సేవ చేయాలని సమత సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ పిలుపునిచ్చారు. ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని బెత్వన్ బుద్ధ విహార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు సిద్ధార్థ, రామ్మూర్తి, సురేశ్‌ను మండల బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ బాధ్యులు దుర్గం సందీప్, బౌద్ధ సమాజ అధ్యక్షుడు విలాస్, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం చింటూ, ఉప్రే రాజేశ్వర్, దుర్గం మనోజ్, జాడే సంజీవ్, అరుణ్, నూతన్, సురేశ్, ఇంద్రజిత్, శ్రీకాంత్, వివేక్, వెంకట్ జాడే, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

పట్టుకున్న పశువులతో పోలీసులు

వాంకిడి, జనవరి 19: అక్రమంగా తరలిస్తున్న 26 పశువులను పట్టుకున్నట్లు వాంకిడి ఏఎస్ఐ పోశెట్టి తెలిపారు. సీఐ సత్యానారాయణకు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఖమాన ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం తనిఖీ చేశారు. ఐచర్ వాహనంలో మహారాష్ట్ర గొండ్ పిప్పిరి నుంచి నిజామాబాద్‌కి తరలిస్తున్న 17 అవులు, 4 ఎడ్లు, 5 బర్రెలను పట్టుకున్నారు. శైలని, సులేమాన్, ఫసి, షేక్ అబ్దుల్, షేక్ మోసిన్, అజ్జు, అసిఫ్ 7గురిపై కేసు నమోదు చేసి పశువులను కాగజ్‌నగర్ గోశాలకు తరలించినట్లు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

దహెగాం, జనవరి : మండలంలోని గిరివెల్లి గ్రామానికి చెందిన రైతు మధుకర్ శనివారం రాత్రి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధమైంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. స్తంభం నుంచి ఉన్న సర్వీస్ విద్యుత్ వైర్‌లో మంటలు వచ్చి ఎగిసిపడ్డాయి. ఇంట్లో నిల్వ చేసిన పత్తికి మంటలు అంటుకున్నాయి. వెంటనే గమనించి విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలను ఆర్పివేశారు. అప్పటికే సుమారు 5 క్వింటాళ్ల పత్తి దగ్ధమైందని, విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని కోరాడు.

ధర్నా విజయవంతం చేయాలి

జైనూర్, జనవరి 19 : ఆదివాసుల హక్కులు, రిజర్వేషన్లు అమలు చేయాలని గిరిజన సంక్షేమ శాఖలో నుంచి 29 విభాగాల్లో వంద శాతం రిజర్వేషన్ కల్పించాలని జీవో 3 అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 20 న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ సంక్షేమ పరిషత్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం జైనూర్ లో సంక్షేమ పరిషత్ నాయకులు కరపత్రాల పంపిణీ భాగంగా కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కనక యాదవరావు ఇంటికి వెళ్లి మహాధర్నాకు రావాలని కరపత్రం అందజేశారు.

21 నుంచి గ్రామసభలు

రెబ్బెన, జనవరి 19 : ఈ నెల 21 నుంచి ప్రభుత్వ పథకాలపై గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకరమ్మ తెలిపారు. 21వ తేదీన రెబ్బెన, గంగాపూర్, కిష్టాపూర్, లక్ష్మీపూర్, పులికుంట, ధర్మారం, 22న వంకులం, జక్కులపల్లి, ఇందిరనగర్, మదావాయిగూడ, రోళ్లపహాడ్, నంబాల, 23న నవేగాం, రాంపూర్, ఖైర్‌గూడ, కొండపల్లి, తుంగెడ, తక్కలపల్లి, రాజారం, 24న ఖైర్‌గాం, నారాయణపూర్, గోలేటి, కొమురవెల్లి, పాసిగాం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.